# పరిశుద్ధాత్మ సహవాసం యొక్క వేదాంత శాస్త్రము

## (The Theology of the Fellowship of the Holy Spirit)

### సువార్తలు

ఇశ్రాయేలులో యేసు తన పరిచర్యను ప్రారంభించిన తరువాత, దేవుడు ఆయనను పరిశుద్ధాత్మతో అభిషేకించెను. అపొ. కార్య. 10:38 చూడండి.

ఫలితంగా యేసు భూమిమీద ఉన్నప్పుడు "కొలత లేకుండా" పరిశుద్ధాత్మను కలిగి యుండెను. యోహాను 3:34

ఒక దినమున యేసు ప్రార్థించిన తరువాత ఒక శిష్యుడు ప్రార్థించుట బోధించమని యేసును అడిగెను. మనం యేసు యొక్క సమాధానాన్ని లూకా 11:1-4లో చూడగము.

తరువాత యేసు ఉపమాన రీతిగా ఒక వ్యక్తి అర్థరాత్రి వేళ సహాయన్ని అడుగుట కొరకు తన స్నేహితుని దగ్గరకు వెళ్ళిన దానిని గూర్చి బోధించెను. లూకా 11:5-8

ఈ ఉపమానములో మరియు ఆయన ముగింపు మాటలలో యేసు మనకు బోధించినది ఏమిటంటే నమ్మకమైన క్రైస్తవులముగా మనము "అడిగే" ప్రార్థనలలో పట్టుదలతోను మరియు ధైర్యముతోను ఉండవలెనని దేవుడు ఆశిస్తున్నాడు.

అప్పుడు యేసు చెప్పెను, "కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా, పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.'' లూకా 11:13. 1 యోహాను 5:13-15. చూడండి

"ఆ పండుగలో మహాదినమైన అంత్య దినమున యేసు నిలిచి-ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చు కొనవలెను. నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను." యోహాను 7:37, 38

"తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను." యోహాను 7:39

### అపొస్తలుల కార్యములు

యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళుటకు ముందుగా ఆయన అపొస్తలులతో వారు పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందవలెనని చెప్పెను. అపొ. కార్య. 1:5

యేసు కొరకు సాక్ష్యమిచ్చుటకై అది వారికి ప్రత్యేక శక్తిని ఇస్తుంది. 1:8

వారు పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందిరి. అపొ. కార్య. 2:1-4

"ఏడుగురు వ్యక్తుల" వలె ఇంకా అనేక మంది ప్రజలు పరిశుద్ధాత్మ చేత నింపబడిరి. అపొ. కార్య. 6:3-6

అపొస్తలుడు కలిగిన ఒక శక్తి ఆ ఏడుగురు మరియు ఇతరులు కలిగిలేరని కనబడు తుంది. ఆ శక్తి ఆ ఏడుగురికిని మరియు ఇతరులకును శక్తినివ్వగలిగింది. అపొ.కార్య. 8:14-17 చూడండి.

మారు మనస్సునొంది బాప్తిస్మమొందిన విశ్వాసులందరూ పరిశుద్ధాత్మ యొక్క సహ వాసమును మరియు సహకారమును వారి జీవితములలో అడగవచ్చు. ఆయన వ్యయము లేకుండా వారి యొద్దకు వస్తాడు. అపొ. కార్య. 2:38 మరియు 5:32 చూడండి.

ఇది ఏ రీతిగా మన స్వంత పరిశుద్ధతలోనికి అనువాదమవుతుందోనని మనం ఆసక్తి కలిగియుంటాము. 1 థెస్స. 2:13; 1 పేతురు 1:2 చూడుము.

### పత్రికలు

గలతీ. 3:3. "మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా? మన ఆత్మలు అనగా మనము క్రొత్త సృష్టి పొందుటయే మన గురియైయుండివలెను." గలతీ. 6:15

మనము దేవుని కుమారులవలె సంపూర్ణ హక్కులను కలిగి యుండుటకు విమోచించ బడితిమి; కాబట్టి, "నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను."గలతీ. 14:6. రోమా 8:16; 2 కొరింథీ. 1:22 చూడండి.

మనలను ఈ క్రింది వాటికి తిరిగి నూతనముగా ఆవిష్కరించ కొనసాగించడం గొప్ప ప్రయాస: శరీరేచ్ఛలను నిగ్రహించుకొనుట. కొలొస్స. 2:23

మన శారీరక క్రియలను చంపుట. రోమా 8:13

అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుట. హెబ్రీ. 12:14

"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు" గలతీ. 5:16

నూతనముగా సృష్టించబడిన మన యొక్క స్వభావము ఆత్మ ఫలములో దాని యొక్క గుర్తింపు కలిగియున్నది. గలతీ. 5:22, 23

రోమా 8:6. "శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది."

మన మనస్సులను నియంత్రించుటకు దేవుని వాక్యము పరిశుద్ధాత్మ యొక్క సాధనమై యున్నది. 2 తిమోతి 3:16

మన పరిశుద్ధ గ్రంథంలో ఆత్మ యొక్క మాటలను వింటాము మరియు మనము ఇష్టపడిన ట్లయితే అది మనకు "విశ్వాసము యొక్క తలుపులను" తెరుస్తుంది. అపొ. కార్య. 14:27; రోమా 10:17

మన విశ్వాసమునకు మన మనస్సు మరియు హృదయము విధేయత చూపుతాయి. రోమా 1:5; 16:26

మన ప్రస్తుత శరీరమును మన ఆత్మ విడిచిపెట్టునపుడు మన కొరకైన నూతన శరీరము యొక్క నిశ్చయతయే ఆత్మ యొక్క మరొక సాధనమైయున్నది. రోమా 8:10,11; యాకోబు 2:26; 2 కొరింథీ. 5:1

మన ప్రార్థనలో దేవునితో స్పష్టమైన సంబంధం మనకిచ్చుటకు పరిశుద్ధాత్మ సహాయం చేయును. రోమా 8:26,27

పరిశుద్ధాత్మ సన్నిధి మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉండును. ఎఫెసీ. 1:13,14

**పరిశుద్ధాత్మతో క్రైస్తవుల సహవాసము (2 కొరింథీ. 13:14.)**

పరిశుద్ధాత్మ సహవాసము కేవలం క్రీస్తునందున్న దేవుని ప్రజల చేత మాత్రమే ఆనందింబడే ఒక క్రొత్త సిద్ధాంతమైయుండగా, ఈ వేదాంత శాస్త్రమును మనము పూర్తిగా అభ్యసించాలని కోరుతున్నాము. క్రింద ఉన్న బైబిలు వ్యాఖ్యాన సూత్రము పైన ఉన్న చార్టులో ఉంచబడింది. సూత్రమేమిటంటే, అపొస్తలుల కార్యములను చదువుతున్న సమయంలో దానిలో ఉన్న అంశమును గూర్చి యేసు, సువార్తలలో ఏమి బోధించాడో మన మనస్సులో ఉంచుకొవడమే. ఈ పటములో మొదట వరుస ను చూడండి. ఆ తరువాత మన అంశము అపొస్తలుల కార్యములలో ఏ విధముగా పరిచయం చేయబడి పనిచేసిందో చూస్తాము (రెండవ వరుస). చివరగా, యేసు సువార్తలలో బోధించిన వాటి లోతైన ఆత్మీయ అవగాహనను పొందడం కొరకు మనము పత్రికలను అధ్యయనం చేయవలెను. మొదటి పేజీలో మూడవ వరుసను చూడండి. పైన చెప్పబడిన సూత్రము అపొస్తలుల కార్యములలోని అన్ని అంశాలకు అన్వయించబడుతుంది.

**మొదటి వరుస**: సువార్తలు. పరిశుద్ధాత్మ, దేవునితో మరియు యేసుతో ఎలా పని చేసెనో చూడడానికి దయచేసి ఒకటవ సంగతిని మరల చూడండి. ప్రజలు పరిశుద్ధాత్మ కొరకు అడగాలని మరియు వారి విన్నపములు అమలు జరుపబడతాయని యేసు వారికి చెప్పినప్పటికినీ, అపొ. కార్య. 2:38లో పేతురు చెప్పిన మాటలకు వారు విధేయత చూపనంత వరకూ ఇది జరుగలేక పోయెను. అపొస్తలుల కార్యము లను అర్థమయ్యే రీతిలో చదవడానికి సువార్తలలోను మరియు అపొస్తలుల కార్యములలోను ఉన్న పరిశుద్ధాత్మ యొక్క వివిధ పాత్రలను గూర్చి పూర్తిగా తెలుసు కొని యుండాలి. రెండవ వరుసను చూడండి. అయినప్పటికినీ, సాధకము చేయ గలుగు సహాయకరమైన విధానములో మన జీవితాలయందు పరిశుద్ధాత్ముని సహవాస మును కలిగియుండుటకు మనము పత్రికలను తప్పక అధ్యయనం చేయాలి. మూడవ వరుసను చూడండి.

అపొస్తలుల కార్యములలో పరిశుద్ధాత్మ యొక్క కార్యాలను గూర్చిన లేఖనము లన్నిటిని గూర్చి 2వ భాగము, మూడవ పాఠమును చూడండి.

**మన దైనందిన జీవితాలలో క్రైస్తవులమైన మనతో దేవుడు ఎలా తోడైయున్నాడో తెలిసి కొని ఆయనను అభినందించేలా మనకు సహాయపడుటకై పత్రికలలోని లేఖనములు క్రింద ఉన్నాయి:**

గలతీ. 3:14. ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనలను విమోచించెను.

అపొ. కార్య. 14:27. అన్యజనులు విశ్వసించుటకు ఆయన ద్వారము తెరచిన సంగతియు, వివరించిరి.

1 థెస్స. 4:8. దేవుడు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించును.

రోమా 7:6. ఫలించు విధానములో మనము ఆత్మ యొక్క నూతన మార్గములో సేవిస్తాము.

2 కొరింథీ. 13:14. క్రైస్తవులు పరిశుద్ధాత్మతో సహవాసమును కలిగియుంటారు.

అపొ. కార్య. 7:56. దేవుడు, క్రీస్తు యేసు పరలోకమందున్నారు (బాహ్యాచర్య).

అపొ. కార్య. 17:27. ప్రతి క్రైస్తవుని కొరకు దేవుడు ఇక్కడ కూడా ఉన్నాడు (అంతర్లీనత). ఎలా? చూడండి 1 యోహాను 3:23, 24.

ఎఫెసీ. 2:22. ఆత్మ మూలముగా దేవుడు నివసించే చోటైన "క్రీస్తునందు" క్రైస్తవులు నివాస స్థలముగా కట్టబడుచున్నారు.

1 కొరింథీ. 6:19. ఒక క్రైస్తవుని శరీరము పరిశుద్ధాత్మ యొక్క ఆలయము.

రోమా 15:16. పరిశుద్ధపరచుట అనేది పరిశుద్ధాత్మ యొక్క పనియైయున్నది.

2 థెస్స. 2:13; 1 పేతురు 1:3.

రోమా 14:17. దేవుని రాజ్యము, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది.

1 కొరింథీ. 12:13. ఒక్క ఆత్మ మూలముగా ఒక్క శరీరములోనికి మనమంతా బాప్తిస్మమును పొందితిమి.

రోమా 5:5. శ్రమల ద్వారా క్రమశిక్షణ అనేది ఓర్పును మరియు సహనమును అభివృద్ధి పరుస్తుంది. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింప బడినపరిశుద్ధాత్మద్వారా దేవునిప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.

1 పేతురు 4:14. క్రీస్తు నామము నిమిత్తము క్రైస్తవులైన మనము నిందలపాలైనప్పుడు మహిమాస్వరూపియైన ఆత్మ అనగా దేవుని ఆత్మ మన మీద నిలిచియుంటాడు; అంటే మనము ప్రతిస్పందించే విధానంలో మనము గనుక స్పష్టమైన మనస్సాక్షిని కలిగియుంటే అది సాధ్యమవుతుంది. 1 పేతురు 3:16

2 కొరింథీ. 3:3-6. క్రైస్తవులు “క్రీస్తు పత్రికల”వలె ఎలా మారుదురు? మనము సిరాతో కాక జీవము గల దేవుని ఆత్మచేత లిఖించబడిన పత్రికయైయున్నాము. ఈ కార్యక్రమము యేసుక్రీస్తు యొక్క యాజకత్వము ద్వారా కలిగిన క్రొత్త నిబంధనలో ఇవ్వబడినది. ఈ రీతిగా ఆత్మ మనకు జీవమును ఇవ్వడం జరుగుతుంది.

2 కొరింథీ. 3:17, 18. ఇప్పుడు ప్రభువే ఆత్మ, మరియు ఎక్కడ ప్రభువు ఆత్మ ఉండునో అక్కడ క్రైస్తవుల కొరకైన స్వేచ్ఛ ఉంటుంది. తద్వారా క్రైస్తవులు “మహిమ నుండి అధిక మహిమ”కు యేసుక్రీస్తు యొక్క సారూప్యములోనికి మార్చబడుదురు. ఆత్మయైన దేవుని నుండి మహిమ వచ్చును.

ఎఫెసీ. 3:16,17. పౌలు ప్రార్థన: “ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లు గాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు ప్రార్థించుచున్నాను.”

ఎఫెసీ. 4:1. సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధ కలిగియుండుడి.

ఎఫెసీ. 4:30. పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి. చూడండి అపొ. కార్య. 5:1-11. దూషణ చేయకుడి. మార్కు 3:29

ప్రకటన 22:17. ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను.

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. సువార్తలు

1. పటములో అపొస్తలుల కార్యములు చదవడం కోసం వాడబడిన సూత్రము ఏమిటి?
2. యేసు తన పరిచర్య ప్రారంభించిన తరువాత పరిశుద్ధాత్మతో తనకు గల సంబంధమును అపొస్తలుడైన యోహాను ఎలా వివరించాడు?
3. పరిశుద్ధాత్మ కోసం అడగమని ప్రజలకు యేసు చెప్పినప్పటికినీ, ఆయన నమ్మకస్థులైన ప్రజలను సహవాసములో చేర్చడానికి ముందు ఏమి జరుగ వలసియుండెను?

బి. అపొస్తలుల కార్యములు.

1. రెండవ వరుసలో ఉన్న మొదటి నాలుగు లేఖనముల నుండి, అపొస్తొలులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మమును పొందడం మరియు మరి కొంత మంది ప్రజలు పరిశుద్ధాత్మతో నింపబడటం మధ్య ఉన్న వ్యత్యాసమును మనము ఎలా అర్థం చేసికొంటాము?
2. లూకా 11:13లో యేసు ప్రకటించినదే అపొ. కార్య. 2:38 మరియు 5:32 లోని సారాంశముగా ఎలా ఉందో తెలియజేయండి.
3. క్రైస్తవులతో ఉన్న పరిశుద్ధాత్మని పరిశుద్ధపరచు కార్యక్రమము యోహాను 7:38, 39 యొక్క నెరవేర్పు ఎలా అవ్వగలదో తెలియజేయండి.

సి. పత్రికలు.

1. ప్రతి క్రైస్తవుని యొక్క “అనుదిన లక్ష్యము” ఏమిటి?
2. గలతీయలోని సంఘముల సభ్యులుపైన చెప్పబడిన ప్రయాణమును ఎవరితో ప్రారంభించిరి?
3. పైన ఉన్న సందర్భంలో క్రైస్తవుల పోరాటం దేనితో ఉన్నది?
4. ఆత్మ యొక్క ఫలము మరియు క్రైస్తవుని “అనుదిన లక్ష్యము” మధ్య ఉన్న సంబంధము ఏమిటి?
5. వ్యక్తిగత గుర్తింపు అనేది మన పరిశుద్ధతలో మనము పొందే ఒక ఖచ్చితమైన ఆస్తి. దేవుడు మన గుర్తింపులోని తీవ్రతను తాను గ్రహించుచున్నాడనే సంగతిని తెలియజేయుటకు ఆయన క్రైస్తవులైన మన కొరకు ఏమి చేసాడు?
6. క్రైస్తవులుగా పరిశుద్ధాత్ముడు మన మనస్సును స్వాధీనము చేసుకో గలిగేలా మనం ఎలా అవకాశమిస్తామో వివరించండి.
7. పునరుత్థానమందున్న క్రొత్త శరీరము యొక్క నిశ్చయత అనేది నేడు మన “స్వభావము” తిరిగి నూతనపరుచుకోగలిగేలా ఎలా సహాయపడుతుంది?
8. మన తీర్పు తరువాత ఉన్న సందర్భమును గూర్చి క్రైస్తవులైన మనకు పరిశుద్ధాత్మ సహవాసము నిశ్చయపరిచేది ఏమిటి?

దయచేసి లేఖనముల జాబితాను పరిశీలించి తమ ఆత్మయ ఎదుగుదల నిమిత్తము సమర్పించుకొనబడిన క్రైస్తవుల జీవితములలో పరిశుద్ధాత్ముని యొక్క పాత్రను గూర్చి ఇతర విషయములను మరల చదవండి.